## వెంకన్న దర్శనంలో ఫైనాన్స్ కమిషన్



తిరుమల,ఏప్రిల్ 18(ప్రభాతవార్తప్రతినిధి:: శ్రీవేంకటేశ్వరస్వామిని 16వ ఆర్థిక సంఘం కమిషన్ శుక్రవారం ఉదయం దర్శించుకుంది. కమిషన్ ఛైర్మన్ డాక్టర్ అరవింద్ పనాగ్రియా, రాష్ట్రఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఫైనాన్స్ కమిషన్ అధికారులు ఉన్నారు.


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక వార్త




## కల్యాణకట్టలో సేవలెలా ఉన్నాయి?

### -సౌకర్యాలపై భక్తులతో ఛైర్మన్ నాయుడు

తిరుమల,ఏప్రిల్ 18(ప్రభాతవార్తప్రతినిధి:



మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలో సేవలపై. సౌకర్యాలపై టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. రద్దీ ఎక్కువ సమయాల్లో క్షురకులు సంయమనంతో భక్తులకు సేవలందించాలన్నారు. శుక్రవారం సాయంత్రం కల్యాణకట్టలో ఛైర్మన్ బిఆర్‌నాయుడు తనిఖీలు చేశారు.

# పాలనపై తప్పుతున్న "పట్టు" !?



### టిటిడిలో కీలక పోస్టుల్లో ఇంకా పాతవారే
### అంతర్గత సమాచారం బయటకు చేరుతున్నా మౌనమే!!

ప్రభాతవార్త-తిరుపతి:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత హిందూ ధార్మికసంస్థ టిటిడి పరిపాలనలో ఉన్నతాధికారులు పదినెలలు పదవీకాలం పూర్తిచేసుకున్నా పాలనపై"పట్టు"కలిగించుకోలేక పోతున్నారనే విమర్శలు ఉద్యోగుల్లో గుప్పుమంటోంది. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో తిరుమల,తిరుపతిలో వివిధ హోదాల్లో,పలు విభాగాల్లో కీలక స్థానాల్లో కొనసాగుతున్న అధికారులు, ఉద్యోగులు నేటికీ తిష్టవేసుకుని ఉండటమే ఇటీవల పుణ్యక్షేత్రం తిరుమలలో వరుస వివాదాలకు కారణమని ఉద్యోగసంఘాల నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. దీనికి నిదర్శనంగా ఎస్వీగోశాలలో వంద గోవులు మృతి చెందాయని వైసిపినేత, ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు వాస్తవమేనని, తనవద్ద ఆధారాలు కూడా ఉన్నాయని సవాల్ విసరడం విస్తుబోయే పరిస్థితి. అంతేగాక తనకు టిటిడిలో ఉన్న చాలామంది ఉద్యోగులు అక్రమాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారనే వ్యాఖ్యలు ఇప్పుడు టిటిడి పాలకమండలి పెద్దలను, టిటిడి ఉన్నతాధికారులను ఆలోచనచేసే దిశగా తీసుకొచ్చింది. గత మూడునెలల కాలంలో ఎస్వీగోశాలలో 43 గోవులు వయోభారం, అనారోగ్యం కారణంగా సహజమరణం చెందినా టిటిడి అధికారులు అప్పటికప్పుడు ఎందుకు బహిరంగ పరచలేదనేది అటు ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో ,ఇటు దాతల్లోనూ వ్యక్తమవుతున్న అనుమానాలు. టిటిడిలో తప్పిదాలపై వైసిపి నేతలు బహిరంగంగా వెల్లడించడం దేనికి సంకేతమని పెద్దదుమారం రేపుతోంది. గత రెండేళ్ళ క్రిందట స్వదేశీ గోవులను కూడా విరాళంగా అందజేశారు. వీటినుండి సేకరించే పాలను ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నైవేద్యంగా, నవనీతసేవకు, నెయ్యి వినియోగిస్తున్నారు. అంతటి అవసరాలున్న గోవులను ప్రత్యేక శ్రద్ధతోనే గోశాల సిబ్బంది కూడా సంరక్షణ భాధ్యత తీసుకున్నారు. గోవులు మృత్యువాతపడినా గోప్యంగా వుంచడం వెనుక ఆంతర్యం మాత్రం వైసిపిని, ప్రజాసంఘాలు విమర్శలకు అవకాశంగా మారింది. మరీ గత ఏడాది 2024లో 179 గోవులు మరణించినా, ఏడాదిలో 191గోవులు మరణం కలచివేస్తోంది.

**-కీలకపోస్టుల్లో పాతవారే కొనసాగింపు:**

టిటిడి పరిపాలనలోనూ 6,800మంది వరకు శాశ్వత ఉద్యోగులు, 12వేలమందిపైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో మినీసచివాలయంగా పరిపాలన భవనం ఖ్యాతిచెందింది. అంతటి ప్రాధాన్యత ఉన్న, భక్తులు మొక్కుబడులుగా హుండీకి సమర్పించే కానుకల ద్వారానే అధికారులు, ఉద్యోగుల జీతాలు అందుకుంటున్నారు. తిరుమల,తిరుపతిలో సేవాభావంతో ఉద్యోగులు సేవలందిస్తున్నారు. అయితే గత ఐదేళ్ళ వైసిపి ట్రస్ట్‌బోర్డుల హయాంలో కొన్ని విభాగాల్లో సూపరింటెండెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు, చివరకు క్రిందిస్థాయి ఆఫీస్‌సబార్డినేట్‌లు కూడా ఆయా విభాగాల్లో ఏళ్ళతరబడి తిష్టవేసి పాతవారే కొనసాగుతుండటం విశేషం. వీరిలో చాలావరకు ఉద్యోగులు వైసిపికి అనుకూలురుగానే వ్యవహరిస్తున్నారనేది ఉద్యోగవర్గాల్లోనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఉద్యోగుల స్థానచలనం జరగాలి. కానీ గత పదినెలలుగా టిటిడిలో తిరుమల, తిరుపతిలో పాతవారే కీలక విభాగాల్లో కొనసాగుతున్నారనేది ప్రధాన ఆరోపణ. కొందరు గత వైసిపి ట్రస్ట్‌బోర్డు పెద్దల అడుగులకు మడుగులు వత్తారనే ఆరోపణలు, ఇలాంటి వారిని మార్పుచేస్తే తప్ప టిటిడిలో అంతర్గత వ్యవహారాలు ,ముఖ్యమైన విషయాలు గోప్యంగా ఉండవనేది ఉద్యోగుల్లో హాట్‌టాఫిక్.

## నిసార్ ఉపగ్రహ ప్రయోగానికి
# సిద్ధమవుతున్న షార్

### ఇది ఇస్రో, నాసా కలయికతో రూపొందించిన ఉపగ్రహం
### అంతరిక్షానికి మోసుకెళ్లనున్న జిఎస్ఎల్‌వి-ఎఫ్16 రాకెట్




నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహం

శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 18 ప్రభాతవార్త

శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం మరో కీలక ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఇస్రోతో పాటు నాసా సంయుక్తంగా రూపొందించిన నిసార్ ఉపగ్రహాన్ని మన అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగిస్తున్నారు. యుఎస్‌కి చెందిన నాసా, భారత్‌కు చెందిన ఇస్రోలు ఒక కలయికగా ఏర్పడి ఈ నిసార్ ఉపగ్రహాన్ని రూపొందించాయి. శ్రీహరికోట నుంచి వచ్చే నెలలో జిఎస్ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ ద్వారా నిసార్‌ను ప్రయోగించడానికి సిద్ధమవుతున్నారు. రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపరచడం కాకుండా ఇరు దేశాలకు అత్యంత ఆధునిక సాంకేతి కపరమైన సేవలు ఈ ఉపగ్రహం అందిస్తుందని భావిస్తున్నారు. అంతరిక్షంలోని లో ఎర్త్ ఆర్బిట్‌లో అంటే భూమికి తక్కువ దూరంలో దీన్ని ప్రవేశపెట్టి సేవలు అందుకోనున్నారు. ముఖ్యంగా జిపిఎస్ సేవలు అత్యధిక సామర్థ్యంతో భూమికి సంబంధించిన ఫోటోలు తీసి పంపించే సామర్థ్యం గల పరికరాలను ఈ ఉపగ్రహంలో నాసా ప్రవేశపెట్టింది. ఎల్ బ్యాండ్‌లను నాసా అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తలు రూపొందించగా, ఎస్ బ్యాండ్‌లను ఇస్రో శాస్త్రవేత్తలు తయారు చేశారు. భూమితో పాటు సముద్రంలో మార్పులు, వాతావరణ హెచ్చరికల కోసం ఈఎస్ బ్యాండ్లను ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించారు. ఎన్నో ఉపయోగాలు ఉన్న ఈ ఉపగ్రహం బరువు 2,800 కిలోలుగా తెలుస్తోంది. జియో సింక్రనస్ లాంచ్ వెహికల్ ద్వారా ఈ భారీ ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు షార్‌లో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. రెండవ ప్రయోగవేదిక నుంచి జరగనున్న ప్రయోగానికి సంబంధించి, దానికి అనుసంధానంగా ఉండే వెహికల్ అసెంబుల్ బిల్డింగ్‌లో జిఎస్ఎల్‌వి-ఎఫ్16 రాకెట్‌కు సంబంధించిన అనుసంధానం పనులు చేస్తున్నారు.

# వేసవి రద్దీతో పోటెత్తిన కాణిపాకం

### దర్శనానికి నాలుగైదు గంటల సమయం



కాణిపాకం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామి ఆలయం శనివారం పోటెత్తిన భక్తులతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శనివారం వారంతపు రోజు కావడంతో పాటు విద్యాసంస్థలు,పాఠశాలల్లో ఇంటర్, 10వ తరగతి పరీక్షలు పూర్తయి ఫలితాలు రావడంతో కాణిపాకం ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు గంటలకు పైగా వేచి

## 5 వేల ఎకరాల్లో
# 'ఉపాధి' పండ్ల తోటల పెంపకం

### - డ్వామా పిడి రవికుమార్



చిత్తూరు, ఏప్రిల్ 18 ప్రబాతవార్త:

2025.-26 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 5 వేల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టనున్నట్లు డ్వామా పిడి రవికుమార్ పేర్కొన్నారు. ఉపాధి పథకం కింద పండ్ల తోటలు పెంచాలనుకునే రైతులు ఉద్యానశాఖ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా మామిడి, జామ, కొబ్బరి, దానిమ్మ, అల్లినేరేడు, చింతకాయ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్ తదితర పండ్ల తోటల పెంపకంను రైతులు చేపట్టవచ్చునన్నారు. అలాగే పూల సాగు రకాలైన మల్లె, రోజా పూల సాగు ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఉపాధి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్క చిన్న, సన్నకారు రైతులు ప్రతి ఒక్కరు పండ్ల తోట పెంపకంకు మండల పరిధిలోని ఉపాధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. రైతులు ఈ నెలాఖరులోపు పండ్ల, పూల సాగుకు దరఖాస్తు చేసుకోవవచ్చునని ఆయన తెలిపారు.

# బిజిగానిపల్లిలో విషాదం

### చెరువుకు వెళ్లి అవ్వ, మనవడు మృతి



కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

చెరువులో గొర్రెలు కడిగేందుకు వెళ్లిన అవ్వ, మనవడు నీట మునిగి మృతి చెందిన సంఘటన కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలం బిజిగానిపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. గుడుపల్లె ఎస్సై శ్రీనివాసులు తెలిపిన మేరకు వివరాలిలా.. బిజిగానిపల్లి గ్రామానికి చెందిన మునెమ్మ (62) అనే వృద్ధురాలు తన మనవడు అయిన జయప్రదీప్ (13)ను గొర్రెలు మేపేందుకు వెళ్లింది. గొర్రెలు మేపిన అనంతరం వాటిని కడిగేందుకని సమీపంలో ఉన్న నాగారబండ చెరువు వద్దకు చేరుకున్నారు. గొర్రెలను కడుగుతుండగా లోతు గుర్తించని మునెమ్మ, జయప్రదీప్‌లు నీట మునిగిపోయారు. అయితే గొర్రెలు ఇంటి వద్దకు చేరుకోగా మునెమ్మ, జయప్రదీప్‌లు రాకపోవడంతో కుటుంబీకులు కంగారుతో చుట్టుపక్కల గాలించారు. నాగారబండ చెరువు వద్ద వారి చెప్పులు ఉండడంతో నీట మునిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. మునెమ్మ, జయప్రదీప్‌లను చెరువునుంచి బయటకు తీయగా అప్పటికే వారు మృతి చెంది ఉన్నారనా న్నరు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి కుటుంబీకులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మునెమ్మ, జయప్రదీప్‌లు అనుకోని సంఘటనతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఇ-చెక్ థీమ్‌తో
# నేడు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

### - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

ఇ-చెక్ థీమ్‌తో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంను నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దినోత్సవంగా ప్రకటించిందని, ఈ శనివారం పారిశుధ్యం పరిశుభ్రతను పెంపొందించడానికి స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ సుమిత్‌కుమార్ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై శుక్రవారం జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు, ఎంపిడిఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇ-చెక్ అంటే అన్ని మున్సిపాల్టీలు, గ్రామీణ ప్రాంతాల్లోని ఇల్లు, దుకాణాల్లో వున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించి రీ-యూస్ చేయడం, ఇందుకు షాపులు, ఇళ్ళల్లో వున్న ఎలక్ట్రానిక్ వేస్ట్‌ను పూర్తిగా సేకరించాలన్నారు. ఈ వేస్ట్‌ను సేకరించడానికి స్వయం సహాయక సంఘ మహిళలకు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. మన రోజువారి జీవితంలో స్వచ్ఛత ఒక భాగం కావాలన్నారు. ఇ-చెక్ అనే అంశంకు సంబంధించి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలన్నారు. ఈ టెలిక్ఫిరెన్స్‌లో జిల్లా అధికారులు, అర్డీఓలు, మున్సిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# టిటిడి ఈఓ బంగ్లాలో నాగుపాము

### పట్టుకున్న వ్యక్తిని కాటేసి...

తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్త:

గోశాలలో గోవుల మరణాలపై రచ్చ జరుగుతున్న వేళ టిటిడి ఈఓ బంగ్లాలో నాగుపాము శుక్రవారం మద్యాహ్నం రావడంతో కలకలం రేపింది. ఏకంగా నాగుపాము బంగ్లాలోని ఓ గదిలో దాక్కుంది. సమాచారం అందుకున్న సెక్యూరిటీ సిబ్బంది పాములు పట్టే రవీంద్రనాయుడుకు సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చి పామును పట్టి గోనెసంచిలో బంధించే సమయంలో ఆయనను కాటేసింది. ఆయనను స్విమ్స్‌కు తరలించారు.ఇదిలా ఉండగా ముందెన్నడూ లేనివిధంగా ఈఓ బంగ్లాలోకి నాగుపాము రావడం, పట్టుకున్న వ్యక్తిని కాటేయడం వంటివి ఈ వివాదాల వేళ ఆసక్తికరంగా మారింది. దీనిపై భక్తులు కూడా చర్చించుకునే అవకాశం కలిగింది.

# నెట్ కేఫ్‌లలో నీలిచిత్రాలు

### ఆందోళనలో మహిళలు
### చెన్నైకు చెందిన మహిళ పోలీసులకు ఫిర్యాదు




శ్రీకాళహస్తి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం అసాంఘీక కార్యక్రమాలకు నిలయంగా మారింది,లాడ్జిల్లో వ్యభిచారం, యువకులు గంజాయికి బానిసలు,అతివేగంగా వాహనాలు నడపటం నిత్యకృత్యాలయ్యాయి. శుక్రవారం శ్రీకాళహస్తికి చెందిన ఓ మహిళ చెన్నైలో నివాసముంటున్నారు. శ్రీకాళహస్తికి శుక్రవారం వచ్చిన ఆమె తన సర్టిఫికేట్లు దారబోయా యని వన్‌టౌన్ పోలీసు స్టేషన్లో చెన్నై నుంచి వచ్చిన శ్రీదేవి ఫిర్యాదు చేసారు. అయితే పోలీసులు నెట్ కేఫ్‌కు వెళ్ళి సర్టిఫికేట్ తీసుకురమ్మని సూచించారు.దాంతో శ్రీదేవి సమీపంలోని ఓ ప్రైవేటు నెట్ కేఫ్‌కు వెళ్ళారు.అక్కడ కేఫ్ యజమాని ఓ యువకునికి 'నీలి చిత్రాలను' దుప్పటి కప్పి నీలి చిత్రాలను చూపిస్తుండగా గమనించిన శ్రీదేవి యజమానిని నిలదీసింది. అయితే ఆతను ఆమెకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పటంతో ఆమె రెచ్చిపోయింది, మహిళలు వచ్చే చోట ఇలాంటి అసాంఘీక కార్యక్రమాలు నిర్వర్తించటం మంచిది కాదంటే మేము చేసేది ఇంతే ఇదేమి తప్పు కాదు నేరం కాదంటూ ఆమెను దబాయించాడు.దాంతో ఆమె వెంటనే 100కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేసింది. వెంటనే అర్బన్ పోలీసు స్టేషన్ సిబ్బంది అక్కడకు చేరుకొని షాపుమూయించి యజమానిని నీలి చిత్రాలనుచూస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

**పుణ్యక్షేత్రంలో ఇంత ఆరాచకమా?**

శ్రీకాళహస్తికి చెందిన శ్రీదేవి చెన్నైలో నివాసముంటున్నట్లు వివరించారు. తాను బిఏ ఎల్ఎల్‌బి చదువుతున్నానని అయితే ఇంటర్ సర్టిఫికేట్లు అవసరమై వచ్చినట్లు వివరించారు. తాను ఇంటర్ ఇక్కడ చదివానని ఆ రోజుల్లో కాలేజ్ టాప్ అని వివరించారు. తన ఇంటర్ సర్టిఫికేట్లు దారబోగా పోలీసుస్టేషన్‌కు వచ్చానని తెలిపారు. అయితే నెట్‌కేఫ్‌కు వెళ్ళగా అక్కడ నీలి చిత్రాల భాగోతం గమనించానన్నారు. పోలీసులకుఫిర్యాదు చేసానని వారుచర్యలు తీసుకోకుంటే తాను న్యాయ పరిధిలో ముందుకు వెళతానని శ్రీదేవి వివరించారు.అయితే ఈ ఫిర్యాదుపై వన్‌టౌన్ పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది.

# తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయంపై ఎసిబి శీతకన్ను!

తొట్టంబేడు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయంపై ఎసిబి శీతకన్ను వేసినట్లు సమాచారం. నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో తహశీల్దార్ కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా రియల్టర్లుందరు తొట్టంబేడు మండలంలో పడ్డారు. ఎక్కడ ప్రభుత్వ స్థలం కనిపించినా కనీసం ఉలుకుపలుకు లేకుండా రాత్రికి రాత్రే ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో అక్రమట్టడాలు నిర్మించేస్తున్నారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి, చెన్నై బైపాస్ లింక్‌రోడ్డు పక్కనే ఉన్న కాలువ పోరంబోకు భూముల్లో కొందరు రియల్టర్లు కన్నుపడింది. ఇక్కడ కబ్జాచేయాలని ప్రయత్నాలుసాగిస్తున్నాయి. కాలవు పోరంబోకు భూములను పక్కనే ఉన్న సర్వేనంబర్లకు వేసి ఎంచక్కా రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో భారత్‌గ్యాస్‌గోడౌన్ పక్కనే పాత్రికేయులు ఏడుమందికి ఇంటిపట్టాలు ఇచ్చినా ఇవి తమ భూములంటూ కొందరు కోర్టుకెక్కారు. దీంతో పాత్రికేయులుకు ఇచ్చిన ఒరిజినల్ పట్టాలతో కోర్టులో కేసు వేశారు. ఇది ఇంకా కొనసాగుతోంది. అయితే గతంలో ఉన్న ఎంఎల్‌ఏ ఆక్రమణలకు పాల్పడిన వారికి పాత్రికేయులకు ఇచ్చినస్థలం ఇందులో ఎవ్వరికి చోటులేదని చెప్పి ఉంటే సరిపోతుందని పాత్రికేయులు పేర్కొనగా ప్రస్తుతం లక్షలకు లక్షలు అప్పుడు తెచ్చి హైకోర్టుకు పెడుతున్నా సరే కేసు ఇంకా కోర్టులోనే నడుస్తోంది. ఇక ఇక్కడ గతంలో తహశీల్దార్‌గా పనిచేసిన వీరాస్వామి, ఆయనతో పాటు పనిచేస్తున్న విఆర్‌ఓ శివలు ఎసిబికి పట్టుబడి తొట్టంబేడు తహశీల్దార్ పరువు తీశారు. ఇక ఇక్కడే




పనిచేసిన తహశీల్దార్ పరమేశ్వరస్వామి కూడా ఎసిబికి పట్టుబడిన విషయం విదితమే. ప్రస్తుతం తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయంలో పనిచేయాలంటే ఎవ్వరైనా భయపడుతున్నారు. ఎందుకంటే తొట్టంబేడు మండలం రియల్టర్లకు వరంగా మారింది. ఇక్కడి కార్యాలయంలో తహశీల్దార్, డిప్యుటీ తహశీల్దార్, సీనియర్ అసిస్టెంట్, రీసర్వేడిటి, మండల సర్వేయర్‌తో పాటు సచివాలయ సర్వేయర్లు, విఆర్‌ఓలు పనిచేస్తున్నారు. వివాదాస్పద భూములు ఎవైనా సరే వాటిని సెటిల్‌మెంట్ చేసేస్తున్నట్లు సమాచారం. బోర్డు మాత్రం తూతూ మంత్రంగా పెడుతున్నారు. ఇక శివనాథపురం గ్రామంలో ఇష్టారాజ్యాంగా భూములు ఆక్రమించుకున్నా బోర్డులు నామమాత్రంగా ఏర్పాటు చేశారు.అయితే ఇవి తెల్లారితే ఉండవన్నది

### పనిచేయడానికి ఇష్టపడని అధికారులు...

జగమెరిగిన సత్యం. ఇటీవల పంచాయతీరాజ్ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన ఎంఎల్‌ఏ సమావేశంలో సాక్షాత్తు ఆయనే చెప్పిన విషయాలు పరిశీలిస్తే మండలంలో చిట్టత్తూరు గ్రామం అంత చెత్త గ్రామం లేదని ఈ గ్రామంలోనే సమస్యలన్నీ ఉన్నాయని తహశీల్దార్‌పై పలు పిర్యాదులు వస్తున్నాయని పేర్కొనడం గమనార్హం. కాలం సహకరించకపోతే ఎవరైనా సరే పోతారని ఎంఎల్‌ఏ తెలిపారు. చిట్టత్తూరు రెవెన్యూలో రామలింగాపురం గ్రామానికి వెళ్ళే గ్రామంలో ఓ మామిడితోటను మరోకరి పేరుపై మార్చివేసినట్లు సమాచారం. దీనిపై ఎసిబి అధికారులు గతంలో పేరడంగల్‌లో గ్రీన్ ఇంకుతో రౌండప్‌చేసి ఉంది. ఇక్కడ ఎసిబి తనిఖీల్లో కూడా పలు రికార్డులు స్వాధీనం చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఇక్కడ పనిచేసేందుకు ఎవ్వరికి ఇష్టం లేకున్నా తూతూ మంత్రంగా పనిచేస్తున్నారు. మండల తహశీల్దార్‌ను మార్చితేనే కానీ తాము ఇక్కడ ఉండమని పలువురు అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఎసిబి,విజిలెన్స్ అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విస్తృతంగా పోలీసుల తనిఖీలు

## – పర్యవేక్షించిన ఎస్పీ మణికంఠ చందోలు

చిత్తూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త: విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేసే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం 11 గంటల వరకు ఎస్పీ మణికంఠ చందోలు పర్యవేక్షణలో ముఖ్య రహదారులు, కూడళ్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. చిత్తూరు నగర పరిధిలోని మురకంబట్టు క్రాస్, సాంబయ్య కండ్రిగ ప్రాంతాల్లో ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీల్లో పోలీసులు 4,275 వాహనాలను తనిఖీ చేసి మోటర్ వెహికల్ యాక్ట్ కింద 75 కేసులు నమోదు చేసి 43 వేల రూపాయల జరిమానా విధించారు. చిత్తూరు రెడ్డిగుంట కూడలి వద్ద అక్రమంగా పశువులు తరలిస్తున్న వాహనంను స్వాధీనం చేసుకుని పోలీసులు సీజ్ చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా సరైన పత్రాలు లేని 4 ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు, ఒక లారీ, ఒక పశువుల వాహనంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే 27



మందిని డ్రంకన్ డ్రైవ్ కింద, ముగ్గురిని ఓపెన్ డ్రింకింగ్, ఒకరిని మైనర్ డ్రైవింగ్ కింద పట్టుకుని కేసు నమోదు చేశారు. అలాగే బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో 5 లక్షల రూపాయల విలువైన ఒక కారుతో పాటు 20 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే వి.కోట పోలీస్ స్టేషన్ పరిధిలో 3,450 రూపాయల విలువైన 8.6 లీటర్ల 95 టెట్రా మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులు జిల్లాలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడానికి ఈ తనిఖీలు చేపట్టామన్నారు. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం తనిఖీల ముఖ్య ఉద్దేశం అన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించాలని, వాహన చట్టాలకు అనుగుణంగా అన్ని పత్రాలు కలిగి వుండాలని స్పష్టం చేశారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అక్రమ రవాణా, ఇతర నేరపూరిత చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం



## వైష్ణవీమాతా ఆలయానికి పోటెత్తిన భక్తజనం

పుదిపట్ల(చౌడేపల్లి), ఏప్రిల్ 18 ప్రభాతవార్త

పుదిపట్ల వైష్ణవీమాతా ఆలయానికి శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శుక్రవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకురాలు శ్రావణి అమ్మవారికి అభిషేకాలు, అలంకరణలు గావించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## గంగా భవానీకి రాహుకాలాభిషేకం

బోయకొండ(చౌడేపల్లి), ఏప్రిల్ 18 ప్రభాతవార్త



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు రాహుకాలాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో వేద ఆలయ అర్చకులు, పండితులు గోవర్ధనశర్మల ఆధ్వర్యంలో జరిగిన అభిషేకం భక్తులను అలరించింది. అనంతరం పాత కళ్యాణకట్ట భవనంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. పలమనేరుకు చెందదిన నవీన్‌కుమార్ అయన మిత్ర బృందం అన్నదానానికి కూరగాయలను విరాళంగా అందించారు. ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, ఆలయ అధికార, సిబ్బంది, అర్చకులు సేవలందించారు.

## తెలుగుదేశం పార్టీ కమిటీలు ఏర్పాటు

పూతలపట్టు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కమిటీలు ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కమిటీలు ఏర్పాటులు భాగంగా పూతలపట్టు మండలంలో నాయకులు సరకత్తులు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాలు పార్లమెంట్ సంస్థాగత ఎన్నికలను మే 15వ తేదీ నాటికి పూర్తి చేయాలి నేతలందరినీ సమన్వయపరిచి కమిటీలను సమర్థవంతంగా పూర్తి చేయడానికి నియోజవర్గ పార్లమెంట్ నియోజకవర్గాలకు పార్టీ సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్లను నియమించడం జరుగుతుంది. ఈ సంస్థాగత ఎన్నికలలో మహిళలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓబీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి (కుటుంబ సాధికార సారధులు) ఏప్రిల్ 20 వా తేది లోపు (బూత్ గ్రామ కమిటీలు) ఏప్రిల్ 14 నుండి 22 తేదీ వరకు. ( క్లిస్టర్/ యూనిట్ /మండల/ పట్టణ/ డివిజన్ )ఏప్రిల్ 23 నుంచి 30 వ తేదీ వరకు( నియోజకవర్గ అనుబంధ కమిటీలు) మే 1నుండి 7వ తేదీ వరకు( పార్ల మెంట్ కమిటీలు అనుబంధ కమిటీలు )మే 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు వంటి వివిధ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు.

## మోటారువీధిలో పట్టపగలే సైకిల్ చోరీ

–సిసి కెమరాకు చిక్కిన దొంగ

చౌడేపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



నిత్యం రద్దీగా వుండే మోటారువీధిలో పట్ట పగలే గుర్తు తెలియని వ్యక్తి సైకిల్‌ను దొంగలించిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. బాధితుని కథనం మేరకు... మోటారువీధిలో కాపురముండే హనుమాన్ పటేల్ ఇంటి ముందు సైకిల్‌ను వుంచాడు. తర్వాత సొంత పనులపై బయటకు వెళ్ళాడు. సాయంత్రం అతను ఇంటికి వచ్చి చూసేసరికి సైకిల్ కనిపించలేదు. దీంతో ఇంట్లో వున్న సిసి కెమరాలో చూడగా గుర్తు తెలియని వ్యక్తి తన సైకిల్‌ను తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. సైకిల్ విలువ దాదాపు రూ. 10వేల వరకు వుంటుందని బాధితుడు తెలిపాడు. సైకిల్‌ను తీసుకొస్తున్న వ్యక్తి మోటారు వీధి నుంచి బస్టాండు మీదుగా పలమనేరు మార్గంలో వెళుతున్నట్లుగా సిసి కెమరాల్లో నమోదైంది.

## చినుకు పడితే పాఠశాల ముందు చెరువే...!

మేకలచిన్నేపల్లి(చౌడేపల్లి), ఏప్రిల్ 18 ప్రభాతవార్త



కొద్దిపాటి వర్షం కురిస్తేనే పాఠశాల ముందు చెరువు ను తలపించేలా వర్షపునీరు నిలచి పోతున్నాయి. మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకలచిన్నే పల్లిలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల లున్నాయి. శుక్రవవారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికి వర్షపునీరు పాఠశాల ముందు నిలచిపోయి చెరువును తలపిస్తోంది. వర్షము కురిసినప్పుడల్లా ఇదే తంతు జరుగుతోందనీ, అధికారులకు తెలిపినా స్పందన లేదని గ్రామస్తులంటున్నారు. వర్షం కురిస్తే పిల్లలు రోడ్డును దాటాలంటేనే భయంగా వుందనీ, ఆరోజు సెలవు ప్రకటించాల్సిందేనని వారంటున్నారు. గతంలో రోడ్డు పక్కనే కాలువ వుండేదనీ, ఆ కాలువ మరమ్మత్తు చేయిస్తే నీరు నిల్వ వుండకుండా బయటకు వెళ్ళి పోతాయంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల ముందు వర్షపు నీరు నిల్వ వుండకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వక్ఫ్ బోర్డు చట్టానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

సదుం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ బోర్డ్ చట్టానికి వ్యతిరేకంగా సదంలో ముస్లింలు శుక్రవారం ర్యాలీ చేశారు. సదుంలోని జామియా మసీదు, మదీనా మసీదు, జాండపేటలోని ఈ క్లాస్ మసీదులలో మధ్యాహ్నాం ప్రార్థనలు అనంతరం ముస్లింలు ర్యాలీగా బయలుదేరి జాతీయ జెండాలు పట్టుకుని నల్ల జెండాలు ఎత్తుకొని సదుం పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. చట్టాన్ని రద్దు చేయాలని నినాదాలు ఇచ్చారు. బస్టాండులో మానవహారం ఏర్పాటు చేశారు. మాజీ కోఆప్షన్ మెంబర్ డాక్టర్ ఇందాద్, మాజీ సర్పంచ్ సైద్ బాషా, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మర మడుగు వద్ద లారీ బోల్తా .. తప్పిన ప్రమాదం

వి.కోట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



పలమనేరు – కుప్పం జాతీయ రహదారిలో మండలంలోని కొమ్మర మడుగు గ్రామం వద్ద శుక్రవారం పలమనేరు వైపు అగ్గిపెట్టెల లోడ్డుతో వెళ్తున్న లారీ మలుపులో అదుపుతప్పి పాఠశాల ప్రహరీగోడను ఢీకొట్టి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. శుక్రవారం పాఠశాలకు సెలవు రోజు కావడం, పిల్లలు ఎవరూ బడిలో లేకపోవడంతో ప్రమాదం తప్పిందనే చెప్పాలి. జాతీయ రహదారుల శాఖ అధికారులు స్పందించి గ్రామం వద్ద గల రెండు ప్రమాదకర మలుపులను గ్రామానికి పడమర వైపు వ్యవసాయ పొలాల గుండా నేరుగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

ప్రజలు అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కుప్పం ఫైర్ అధికారి ప్రవీణ్‌కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక ఖోడే మద్యం తయారీ ఫ్యాక్టరీలో ఉద్యోగులు, సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యుత్, ఆయిల్, గ్యాస్ ప్రమాదాలు, ప్రమాదాల్లో చిక్కుకున్న సమయంలో వారిని రక్షించేలా డెమో రూపంలో చేసి చూపించారు. అనంతరం కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది మోహన్, జయకుమార్, నరేష్, కృష్ణయ్య, రామూర్తి, విజయ, రఘుపతి, మణి తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధుని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



కాణిపాకం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని శనివారం పలువురు ప్రముఖులుకుటుంబసమేతంగా దర్శిం చుకున్నారు. ఈమేరకు రాష్ట్ర స్త్రీ, శిశు, చిన్నపిల్లల సంక్షేమశాఖ కమీషన్ కేసలి అప్పారావు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్, ఒంగోలు ఎమ్మెల్యే దామచెర్ల జనార్ధన్‌లు వేర్వేరుగా కుటుంబసమేతంగా దర్శించుకున్నారు ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడులతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

పుంగనూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీన వారాహి గ్రూప్స్ వారి ఆధ్వర్యంలో బెంగళూర్ వైదేహి హాస్పటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని వారాహి గ్రూప్స్ వ్యవస్థాపకుడు పూల హేమంత్ కుమార్ తెలియజేశారు. పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ ఆవరణలో నిర్వహించే ఈ మెగా వైద్య శిబిరం నందు గుండె, కిడ్నీ, దయాలసిస్, ప్లాస్టిక్ సర్జరీ, యూరియాలజీ మెడికల్, గ్యాస్ట్రో ఎంట్రరాల జీలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించనున్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు విచ్చేయుచున్నారు.

## పకడ్బందీగా సంస్థాగత ఎన్నికలు

– ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



సిఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కొత్తపేట, ఎన్టీఆర్ కాలనీ, డికె పల్లి ప్రాంతాల్లో పలు కమిటీలను కార్యకర్తల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి పదవుల్లో తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యకర్తల సమక్షంలోనే సంస్థాగత ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ పరంగా సంస్థాగత ఎన్నికలు ఎంతో కీలకం కావడంతో వీటిని పారదర్శకంగా నిర్వహించేలా పార్టీ నాయకులను ఇప్పటికే ఆదేశించడం జరిగిందన్నారు. పదవులు పొందిన వారు ప్రజలతో సత్ సంబంధాలు కలిగి వుండాలని, పార్టీ కోసం మరింత మెరుగ్గా పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్‌కుమార్, పరిశీలకులు చలపతి, నేతలు సతేంద్రశేఖర్, ఆరుముగం, కాణిపాకం వెంకటేష్, కన్నన్, అప్పు, డికెపుల్లి మణి, వేలు, కృష్ణన్, అన్సర్, మునియప్ప, బాలాజీ, వాసు, మహి, మహిళా నేతలు సుగుణమ్మ, తిరుమగళ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు మృతి

అంత్యక్రియలకు ప్రభుత్వసాయం

కుప్పంరూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మండలంలోని మంకలదొడ్డి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు భక్తవత్సలం మృతి చెందారు. దీంతో ఈయన అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం తరపున ఎంఇఒ మహబూబ్‌బాషా ఉపాధ్యాయుడి భార్య ఆదిలక్ష్మికి పాతికవేల రూపాయలను అందజేశారు. ఉపాధ్యాయుడి మృతి పట్ల ఎంఇఒతో పాటు ఉపాధ్యాయులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## పార్టీకై శ్రమించిన వారికి తగు గుర్తింపు

– ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పంరూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కోసం శ్రమించిన నేతలు, కార్యకర్తలకు తగు గుర్తింపు ఉంటుందని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కంగుంది గ్రామంలో పంచాయతీ, అనుబంధ కమిటీలు, కన్వీనర్లు, కో కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జ్‌ల ఎన్నికలను నిర్వహించారు. అందరి ఏకాభిప్రాయంతో ఎన్నికలు జరిగాయి. ఈసందర్భంగా పిఎస్ఎం మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో పార్టీ సంస్థాగత ఎన్నికలను పండగ వాతావరణ ంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. పదవులు పొందిన నేతలు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, కార్పొరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, నేతలు ఎవి రవి, రామచంద్ర, బగ్గిడి వెంకటేష్, మోహన్, మురళి, ధనశేఖర్, మునాఫ్, షరీఫ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

సాయిమాతా సేవా ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బెంగళూరు శంకర కంటి ఆస్పత్రి అధ్వర్యంలో ఈనెల 20వతేది ఆదివారం కుప్పం బాలుర హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు తెలిపారు. కంటి జబ్బులతో బాధపడే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9391833999నెంబరును సంప్రదించాలని కోరారు.

## తనపల్లి పంచాయతీ మహిళలతో ముఖాముఖీ

తిరుపతిరూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ తనపల్లి గ్రామ పంచాయతీలో మహిళలతో ముఖాముఖీ కార్యక్రమాన్ని పులివర్తి సుధారెడ్డి నిర్వహించారు. ముఖాముఖీ కార్యక్రమానికి విచ్చేసిన సుధారెడ్డికి తనపల్లి టిడిపి అధ్యక్షుడు బయన్నగారి బాలచంద్రారెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మహిళలకు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతిరూరల్ అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, టిడిపి నాయకులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సముచితమే

తిరుపతిరూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకు రావటం శుభపరిణామం అని ఎమ్మార్పిఎస్ నా యకులు గోఫి మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు నేపధ్యంలో శుక్రవారం పేరూరులో ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పులికుంట్ల గోఫి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టులో సానుకూల తీర్పురావడంపై హర్షం వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరావు, ధనంజయులు, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి

.శ్రీకాళహస్తిరూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీకాళహస్తికి సమీపంలోని రాక్‌మెన్ పరిశ్రమలో జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి జాస్తి రమణయ్య ఆధ్వర్యంలో అక్కడ ఉన్న సిబ్బందికి యాజమాన్యానికికరపత్రాలను పంచి ఇండ్రస్ట్రీలో ఎలక్ట్రికల్ కెమికల్స్ ఫైర్స్ హైడ్రోజన్ ఫైర్స్, పర్నిష్ ఆయిల్, అగ్నిప్రమాదాలు జరిగినపుడు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలో వారికి డెమె ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఫైర్ ఆఫీసర్ నాగార్జునరెడ్డి, మరియు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## వెలమపాళెంలో వసంతోత్సవం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని వాడ వాడల్లో శ్రీరామనవమి ఉత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. గత 15రోజులుగా పట్టణంలోని వాడ వాడల్లో మందిరాల్లో వివిధ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శ్రీరాముని జననం నుంచి కళ్యాణంతో పాటు పట్టాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా శ్రీరామనవమి సందర్భంగా 15రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించే ఆనవాయితి ఉంది. ఈ నేపధ్యంలో శుక్రవారం 'వసంతోత్సవం కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ ప్రాంతంలోని యువకులు, పిల్లలు తరతమ్యభేదం లేకుండా ఇంటింటికి శ్రీరాముని చిత్రపటాన్ని తీసుకెళ్ళి వసంతాలు జరుపుకున్నారు. ప్రతి ఇంటి వద్ద రంగునీళ్ళను చల్లుకుంటూ ప్రసాదాలు స్వీకరించారు. ఇదో పండగలా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు సీతారాముల మందిర కమిటి సభ్యులు, వార్డు ఎపెద్దలు కలసి నిర్వహించారు.

## జగన్ మత విద్వేషాలు రెచ్చగొట్టద్దు..

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కులాలు, మతాల మద్య విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని టిడిపి తిరుపతి పార్లమెంటు ఎస్టీసెల్ అధ్యక్షులు యం.సుబ్బయ్య అన్నారు. వైసిపిని ప్రజలు చీకొట్టడంతో జగన్ తన ఉనికిని కాపాడుకోవడానికి కుల రాజకీయాలకు తెరతీశారని రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఫాస్టర్ ప్రవీణ్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి క్రిస్టియన్లను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని తెలిపారు. తిరుమలలో గోవులు మృతిచెందాయంటూ మరో కుట్రకు తెరతీశారని వక్స్ బిల్లుపై పార్లమెంటులో ధ్వంద వైఖరి అవలంభించి తిరిగి మైనార్టీలను ముస్లింలను రెచ్చగొడుతోందని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో వైసిపి నాయకులు కుట్రలు చేయడం చూస్తే ఊరుకునేది లేదని సుబ్బయ్య హెచ్చరించారు.

## ఆర్యవైశ్యమహాసభ కార్యదర్శిగా మురళి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా శ్రీకాళహస్తికి చెందిన ఐతా మురళిని నియమిస్తూ రాష్ట్ర మహాసభ అధ్యక్షులు చిన్నిరామ సత్యనారాయణ ఉత్తర్వులు జారి చేసారు. శుక్రవారం ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. ఐతా మురళి గతంలో ఆర్యవైశ్య రాష్ట్ర మహా సభ కార్యవర్గ సభ్యుడిగా, రైల్వేబోర్డు సభ్యుడుగా ంరెండేళ్ళ పాటు పని చేసారు. ఆయనకు పదవి కాలంలో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించారు. ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మురళి సేవలను గుర్తించిన మహాసభ ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. తనకు పదవి రావటానికి మాజీ మంత్రి టిజి వెంకటేష్ సహకరించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరిస్తామని వివరించారు. నేడు ఆర్యవైశ్యులు వ్యాపార పరంగా సామాజిక పరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఎన్నో సహాక సహకారాలు అందిస్తున్నారు. అన్ని రంగాల్లోనూ ప్రధాన్యత కల్పిస్తున్నారని ఈ నేపధ్యంలో పని చేస్తామని మురళి వివరించారు.

# శానంబట్లలో "పులివర్తి సుధారెడ్డి" ఆత్మీయ సమ్మేళనం

చంద్రగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

శానంబట్ల పంచాయతీలో ఎంఎల్ఏ సతీమణి పులివర్తి సుధారెడ్డి శుక్రవారం మహిళలతో ఆత్మీళనం



నిర్వహించారు. మండల పరిధిలోని శానంబట్ల, పిచ్చినాయుడు పల్లి పంచాయతీలలో ఆమె కూటమి

## టిడిపి మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసిరెడ్డి ఘనస్వాగతం

ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళ పురోభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీలోకి ప్రవేశించిన ఆమెకు టిడిపి మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసి రెడ్డి భాణాసంచా పేలుళ్ళు, పూలవర్షం, మహిళల మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. నా భర్త (ఎంఎల్ఏగా పులివర్తి నాని) అంతటి ఘన విజయం సాధించడంలో మహిళలు చూపిన ఆధరణ ఎన్నటికీ మరచిపోలేమన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి గల అవకాశాలను మీ ముందుకు తీసుకువస్తామన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా, పాడి ఆవుల ద్వారా, స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని, ఇందుకు పులివర్తి కుటుంబం మీకు ఎళ్ళవేళలా సహకరిస్తుందన్నారు. రెండు పంచాయతీలలో కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.51 లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. అనంతరం మహిళలతో మమేకమైన ఆమె సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్‌భాషా, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, తెలుగుయువత మండల అధ్యక్షుడు రాజులగారి వినోద్‌కుమార్‌రెడ్డి, తుడా మాజీ డైరెక్టర్ ఏజి పల్లి బాల, నాయకులు పులికంటి మోహన్ రెడ్డి, హరి, ధర్మయ్యగారి దేవేంద్ర రెడ్డి, సక్కుర్ ధనంజయ రెడ్డి, కోటి, లోకేష్, జగన్, పాపిరెడ్డి, సతీష్, శివనారాయణ రెడ్డి, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లో క్షమించను

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి..

రేణిగుంట ఏప్రిల్ 18 ప్రభాతవార్త





లంచం తీసుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లో క్షమించనని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఖరాఖండిగా తేల్చి చెప్పేశారు. రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమండ్యం నందు ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయ నూతన భవనాన్ని గురువారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యేకు విద్యుత్ అధికారులు వేద పండితులు ద్వారా మంత్రాలు చదువుతూ పూర్ణకుంభాలతో స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ లంచావతారాలను, తన పేరును వాడుకొని పబ్బం గడుపుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షింపనని అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎవరు కూడా అన్యాయాలు అక్రమాలకు తన పేరు ఎవరు వాడుకోకూడదని "నో ఎమ్మెల్యే తాలూకా" అని హెచ్చరించారు. తన తండ్రి మాజీ మంత్రి దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి బాటలో స్వచ్ఛమైన పరిపాలన అందిస్తానన్నారు. విద్యుత్ ఉద్యోగుల శ్రమను ఆయన అభినందించారు. రైతులకు ఇచ్చే తొమ్మిది గంటల విద్యుత్తును ఎండలను దృష్టిలో ఉంచుకొని ఉదయం ఏడు గంటల నుండి ఇవ్వాలని కోరారు. విద్యుత్ సమస్యలు వస్తే విద్యుత్ అధి.కారులు చెప్పినట్లు 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచిం చారు. సమస్యలు పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం విద్యుత్ ఉద్యోగులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఘనంగా సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేశారు. అనంతరం పలువురు విద్యుత్ అధికారులను ఎమ్మెల్యే శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ సురేంద్ర నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు, రేణిగుంట అర్బన్ పుణ్యకోటి, రూరల్ హరి ప్రసాద్ తదితర విద్యుత్ ఉద్యోగుల తో పాటు రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, టిడిపి సీనియర్ నాయకులు డి పుష్ప నాదం, చిన్నారెడ్డి, మునుస్వామి నాయుడు,కొరియర్ రవి, నవాబు, ఉదయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కార్యకర్త మృతికి ఎంఎల్ఏ ఆర్థిక సహాయం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ దర్గా మిట్టకు చెందిన ఓ సీనియర్ తెలుగుదేశం కార్యకర్త పాలపర్తి వెంకటేశ్వర్లు హఠా న్మరణం చెందారు. పార్టీలో ఆయనతోపాటు ఆయన కుమారుడు యశ్వంత్ కుమార్ దర్గా మిట్టలో కీలకంగా వ్యవరించే వారు. వవెంకటేశ్వర్లు మృతి చెందారని తెలియటంతో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అక్కడకు చేరుకొని మృతదేహానికి నివాళుల ర్పించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఓదార్చారు. నిరుపేద కుటుంబం అయిన వారికి రూ.20వేలు ఆర్థిక సహాయం అందించారు. కష్టమొచ్చినా కన్నీళ్ళు వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు మాజీమార్కెటింగ్ కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు ఉన్నారు.

## దివ్యాంగజన్ సహాయ సేవా సమితి ఉచిత కంప్యూటర్ శిక్షణ

చంద్రగిరి, ఏప్రిల్ 18ప్రభాతవార్త:

దివ్యాంగజన్ సహాయ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్య నేర్పించనున్నట్లు ట్రస్టీ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక పాతపేట, అంబిక సినిమా థియేటర్ సమీపంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2025 మే 1 నుండి ఉచితంగా కంప్యూటర్ కోర్సులను నేర్పించనున్నట్లు తెలిపారు. కనీస విద్యార్హత 10వ తరగతిగా పేర్కొన్నారు. హాస్టల్, భోజన వసతి కలదన్నారు. తమ ట్రస్ ఆధ్వర్యంలో వికలాంగులు, అనాధలు, నిస్సహాయ స్థితిలో వున్న వారికి అనాధ శరణాలయం నిర్వహించబడుతుందన్నారు. కంప్యూటర్ శిక్షణపై ఆసక్తి కలిగిన వారు మొబైల్ నంబర్లు 8179355963, 9182862819కు కాల్ చేయాలని కోరారు.

## రేపు సాయంత్రం కామెడీ ఎంటర్‌టైనర్ మజాకా

తిరుపతి(రవాణ), ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

తెలుగుప్రేక్షకులకు అంతులేని వినోదం అందిస్తున్న జీ తెలుగు ఈ వారం 20వతేదీ ఆదివారం సాయంత్రం కామెడీ ఎంటర్‌టైనర్ మజాకా ప్రసారమవుతుంది. రేపు సాయంత్రం 6గంటలకు జీతెలుగులో సందీప్ కిషన్,రీతూవర్మ, అన్షుసాగర్, రావురమేశ్ నటించిన ఈచిత్రం ప్రేక్షకులను అలరించనుందని ప్రతినిధి ప్రసాద్‌గుప్త తెలిపారు. విశాఖలో సాధారణ జీవితం గడిపే కృష్ణ అతని తండ్రి వెంకటరమణ చుట్టూ కథ తిరుగుతుంది. హృదయాలను హత్తుకునే సన్నివేశాలు, బావోద్వేగాలు ఆకట్టుకుంటా యన్నారు.

## చూపుడు ముస్లింలుగా ఉంటే ప్రమాదం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త



చూపుడు ముస్లింలుగా ఉంటే భవిష్యత్తు ప్రమాదకరమని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సంతతి అయిన మనం ఆయన ఆచరించిన సిద్ధాంతాలను ఆచరించటం అటుంచితే ఆయన సూచనలను కూడా పాటించకపోవటం దారుణమన్నారు. ఎన్నో అవమానాలు, త్యాగాలతో ఆవిర్భవించిన ఇస్లాం మతంలో ఈమాన్ అంటే మొట్టమొదట ఆచరించాల్సింది. ఐదుపూటల నమాజు అన్నారు. నమాజు పాటించిన వారు ముస్లింలు కాదని వారి శవాన్ని ముస్లింల శ్మశానంలో పాతిపెట్టటానికి కూడా అనుమతి లేదన్నారు. కానీ మనం నమాజును ఆచరించకపోవటంతో మసీదులు వెల వెల బోతున్నాయన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ చట్టంతో మన హక్కులను పొగొట్టుకోనున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం మసీదులు,శ్మశానాలు, మదరాసాలను కబ్జా చేయటానికి ముస్లిం హక్కులను కాలరాసి తమ ప్రవేశానికి ప్రయత్నిస్తున్నారని ఈ ప్రమాదాన్ని గుర్తించాలన్నారు. మనమతాన్ని ఇస్లాంనుకాపాడుకొనుటకు ప్రతి ఒక్కరు ఐదుపూటలా నమాజును ఆచరించాలని పిలుపు నిచ్చారు.

## దేవుని ఆశీస్సులు కలగాలి



తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని వేడుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందు కున్నారు.

## తిరుపతి షెకీనా చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు.

తిరుపతి విద్య, ఏప్రిల్ 18 ప్రభాత వార్త



తిరుపతి కె బి లేఔట్ లోని షెకీనా చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రార్థన సీనియర్ పాస్టర్. అరుల్ అరసు,పాస్టర్. జోయల్ ఆధ్వర్యంలో జరిగిన గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ఘనంగా జరిగాయి. మానవాళి పాప విమోచన కొరకు కల్వరి సిలువలో ప్రాణ త్యాగం చేసిన యేసు క్రీస్తును స్మరించుకుంటు, క్రీస్తు సిలువలో పలికిన అమూల్యమైన ఏడు మాటలను ఏడుగురు వ్యక్తులు ప్రసంగించారు. క్రీస్తు చూపిన ప్రేమ, క్షమాపణ,కనికరము, దయా,జాలి మహోనతమైనదని, మనుషులందరిలో క్రీస్తు చూపిన ప్రేమ మార్గములో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టోఫర్ సామ్యూల్,జెర్మియా, మోషే,సుసన్,హిప్సి బా, జెస్సీ,దెబోరా వంద లాది మంది జనులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన కుంభాభిషేకం

విజయపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



మండలంలోని పన్నూరులో ఆనంద వల్లిదేవసేన సమేత ఇష్టకామేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జీర్ణోద్ధారణ, మహా కుంభాభిషేకం శుక్రవారంతో ముగిసింది. ఆలయంలో ఉదయం న్యాస హోమం, వేదపారాయణం, మహా పూర్ణాహుతి, అఖండ దీపారాధన, యంత్రదానం, కలశ ప్రదక్షిణ, వ ం వ ే క ా ం ం బ ా ా బ ి ే ష క ా ం నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. సాయంత్రం శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహించి, రాత్రి పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మదనగోపాలరాజు, మాజీ ధర్మకర్త విష్ణువర్ధన్‌రాజు, ఆలయ కార్య నిర్వాహకులు రఘునాథరెడ్డి, పురోహితులు బాలసుబ్రహ్మణ్యశర్మ, అన్నదాన నిర్వాహకులు కుమారస్వామి రాజు, శ్యాంసుందరం, గ్రామస్తులు భక్తవత్సలం, ముకుందరెడ్డి, గజేంద్రనాయుడు, పలువురు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తలందరూ సమిష్టిగా ఉండాలి - చినబాబు

విజయపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



టీడీపీ కార్యకర్తలందరూ సమిష్టిగా ఉండాలని చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి చినబాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని పన్నూరు సబ్‌స్టేషన్, విజయపురం, మహారాజపురంలో టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించి బూత్ కమిటీలను ఎంపిక చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లో చేరవేయాలన్నారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, మండల ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరశురామేశ్వరుని సన్నిధిలో అతిధులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం విశ్రాంత అధికారి కె.నాగరాజు కుటుంబ సభ్యులు విచ్చేశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం విశ్రాంత అధికారి నాగరాజు కుటుంబసభ్యులు దర్శనానికి విచ్చేశారు. ఆయను ఆలయ మర్యాదదలతోమాజీ ఛైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వహణాధికారి స్వామివారి ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందించారు.

# ముస్లిం పట్ల ఎందుకింత వివక్ష!

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం మైనారిటీ ముస్లిం పట్ల ఇస్లాం మతం పట్ల వివక్షతతో వ్యవహారిస్తూ వారి పురాతన కాలం నాటి ఆస్తులపై కన్నెర్ర జేస్తుందని వామ ప్రతిపక్షాలు ధ్వజమెత్తారు. శుక్రవారం వైకాపా,సిపిఎం, సిపిఐలు సంయుక్తంగా వక్ఫ్ సవరణబిల్లు ఆమోదానికి నిరసన తెలిపారు. నల్లజెండాలతో ఆందోళనకు దిగారు. ఈ సందర్బంగా మండుటెండలో సుమారు గంట పాటు తమ నిరసనను తెలిపారు. వక్తలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. మైనారిటీ ముస్లిం పట్ల ఏక పక్షంగా వ్యవహారిస్తున్నారని విమర్శించారు. ఇది లౌకిక రాజ్యమా లేక నియంతృత్వమా? లేక హిందూ రాజ్యమా? అని ప్రశ్నించారు.



బిజెపి పాలనలో ప్రజా వ్యతిరేక పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రాలపై అదుపు సాధించిన కేంద్రం వారి సహాకారంతో ప్రజా వ్యతిరేక బిల్లులను ఆమోదించుకుంటూ కక్షసాధింపుగా వ్యవహారిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమాల్లో తిరుపతిజిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ సిరాజ్‌బాషా, మైనారిటీ సెల్ నియోజకవర్గ నాయకుడు పఠాన్ ఫరీద్‌ఖాన్, పట్టణ వైకాపా అధ్యక్షులు మహబూబ్‌బాషా(గొరా)యాంటి కరప్షన్ జిల్లా అధ్యక్షుడు లాలూ,అస్లం, అబ్దుల్ కలాం,అన్ను,షేక్ ఫజల్,మీర్జాన్‌సాహెబ్, మక్కా మస్‌జిద్‌ముతవల్లి ఇలియాస్ హుసేన్, శ్రీకాళహస్తి ప్రభుత్వ ఖాజీ షరీఫ్ అనే మున్నా, పేష్‌ఇమాంలు ఉస్మాన్, గని,జెనుద్దీన్, సిపిఎంజిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం, ఎన్ఎం షరీఫ్, జేవిసి సీనియర్‌నాయకులు గందపు మణి, రాజా తదితరుల సారథ్యంలో నల్లజెండాలను చేతబట్టుకొని ఆందోళనలు చేపట్టారు. కొంత దూరం నిరసన ప్రదర్శన జరిపారు.

# తిరుపతి డివిజన్

## ప్రభుత్వ బడుల్లోనే పేద పిల్లలకు బంగారు భవిష్యత్తు - ఎంఈవో

కేవీబీ పురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



ప్రభుత్వ బడులతోనే పేద పిల్లల బంగారు భవిష్యత్ ముడిపడి ఉందని కేవీబీ పురం మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీపతి అన్నారు. కేవీబీ పురం మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారుల సమక్షంలో సీఆర్పీ, సీఆర్పీ కేవీబీ పురం పరిధిలో గల అంగన్‌వాడీలో చదువుతున్న ప్రతి విద్యార్థి విధిగా దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని వారు దిగువపుత్తూరు, శ్రీనివాసపురం గ్రామాల్లో ఎన్రోల్‌మెంట్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ చిన్నారులను పాఠశాలల్లో చేర్పించారు. ఈ సందర్భంగా సుమారు 30 మంది విద్యార్థులకు ఐసీడీఎస్ అధికారులు అక్షరాభ్యాసం చేశారు. ఈ రెండు గ్రామాల్లో ప్రభుత్వ జీవో 117పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలుగులో అంగన్‌వాడీ, ఇంగ్లీష్‌లో కాన్వెంట్ ప్రభుత్వ నిర్ణయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నట్టు ఆయా గ్రామాల్లో పాఠశాలలు తీసివేయబడవని ఎంఈవో అన్నారు. ఈ పాఠశాల నుంచి వెళ్లే విద్యార్థులు ఉన్నత తరగతులకు వెళ్తేనే తరువాత వచ్చేవారు, అదే పాఠశాలలో చదువుతారని అన్నారు. గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీలనే ఇంగ్లీష్‌లో కాన్వెంట్లన్న విషయాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. అలాగే దిగువపుత్తూరులో 16 మంది, శ్రీనివాసపురంలో 16 మంది, కళత్తూరు దళితవాడలో 9 మంది విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎంఈవో రవికుమార్, ఎంపీడీవో రాధారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కల్పలత, సుమతి,ప్రధానోపాధ్యాయులు బాబు, శరవణ, శంకర్‌రెడ్డి, మాధవి, సీఆర్పీ జాయింట్ సెక్రటరీలు మూర్తి, రమేష్, మధు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

నారాయణవనం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



మండలంలోని అన్ని క్రైస్తవ మందిరాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడేను భక్తి శ్రద్దలతో ప్రార్థనలు చేసుకున్నారు. గత నెలల రోజులుగా దీక్షలో ఉన్న క్రైస్తవ సోదరులు మందిరాలకు వెళ్లి ఉదయం నుంచి రాత్రి వరకు భక్తిశ్రద్దలతో ప్రార్థనలు చేశారు. ఏసుప్రభువు శుక్రవారం రోజు మరిణించిన రోజు కావడంతో ప్రార్థనలు చేశారు. మూడవ రోజు ఆదివారం సమాది నుంచి ఏసు ప్రభువు బతికి రావడాన్ని పురస్కరించుకొని ఈస్టర్ పండుగగా జరుపుకోనున్నారు.

## మండుతున్న ఎండలతో కైలాసకోనలో పర్యాటకుల సందడి...

నారాయణవనం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రం, ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న కైలాసనాథకోనలో శుక్రవారం ఇటు భక్తులు అటు పర్యాటకుల సందడితో కిటకిటలాడింది. వేసవి తాపం తీర్చుకోవడం కోసం పర్యాటకులు అధికసంఖ్యలో తరలివచ్చి జలపాతంలో స్నానం చేశారు. ఇకపోతే గత కొద్దిరోజులుగా ఎండలు 43 డిగ్రీల ఉష్ణోగ్రత చేరడంతో కోన జలపాతంలో స్నానం చేయడం కోసం వస్తున్నారు. కైలాసకోనతో పాటు శింగిరికోన జలపాతంకు భక్తులు, పర్యాటకులు చేరుతున్నారు. జలపాతంలో స్నానం చేసి మండుతున్న ఎండ నుంచి ఉపసమనం పొందుతున్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రై డే వేడుకలు

పాకాల, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



పాకాల మండలంలోని ప్రముఖ పాల్ సి ఎస్ ఐ చర్చ్ లో ఏసుప్రభువు సిలువ వేసిన రోజు శుభ శుక్రవారంని పురస్కరించుకొని గుడ్ ఫ్రైడే రోజు అని మండలంలోని క్రిష్టియన్లు జరుపుకొన్నారు. నిజానికి ఆ రోజును అశుభ శుక్రవారం అనాల అని అయితే యేసు ఆయన సిలువ పొందాడు కనుక అలా స్థిరం చేశారని మండలంలో ఉన్న క్రైస్తవ కుటుంభాలలోని అందరూ గుడ్ ఫ్రైడే రోజున ఉపవాసం వుంది దేవుని మందిరంలో సిలువ సమయంలో ప్రభువు చెప్పిన ఏడు అమూల్యమైన మాటలను ధ్యానించారు. అవి ఏసు మరణవాంగ్మూలం వంటివి ఏ పాపమూ చేయని తనను హింసించి సిలువ వేస్తున్న వారిని క్షమించమని తన తండ్రిని అడిగిన మాట మొదటిది అని తెలిపారు. ఈ ప్రభువు వాక్కు ను పాల్ సి ఎస్ ఐ చర్చి లో ఫాస్టార్ ప్రేమ్ కుమార్ సందేశమిచ్చారు.

## సత్యవేడు టీడీపీలో చర్చ

ఎమ్మెల్యే కార్యక్రమాలకు ప్రవీణ్‌రెడ్డి డుమ్మా..!

సత్యవేడు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

గత కొద్ది రోజులుగా సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొనే కార్యక్రమాలకు మండల టీడీపీ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి డుమ్మా కొడుతున్నారు. ఈ అంశం మండల టీడీపీలో చర్చ నడుస్తోంది. శుక్రవారం మండల పరిధిలో మోటుపాళెం, చమర్తకండ్రిగ తదితర గ్రామాల్లోకి ఎమ్మెల్యే ఆదిమూలం సుడిగాలి పర్యటన చేశారు. ఆ కార్యక్రమాలకు కూడా ప్రవీణ్‌రెడ్డి ముఖం చాటేశారు. నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే కార్యక్రమాలకు పాల్గొంటున్నారు. అయితే సత్యవేడు ప్రవీణ్‌రెడ్డి దూర దూరంగా ఉంటున్నారు. ఆదిమూలంపై ఇంకా సస్పెండ్ వేటు ఉందని, అందు వల్లే తాను ఎమ్మెల్యే కార్యక్రమాలకు దూరంగా ఉన్నారని ప్రవీణ్‌రెడ్డి అనుచరులు చెప్పుకుంటూ వస్తున్నారు. అయితే ప్రవీణ్‌రెడ్డి ఆత్మగా ఉన్నా వీకే పరమశివం ప్రతి ప్రోగ్రామ్‌లో విధిగా హాజరవుతున్నారు. ఎమ్మెల్యే ద్వారా పనులు కావాలంటే పరమశివమ్ దగ్గర నుంచి చేస్తున్నారు.

## పాడేమోసిన ప్రజా ప్రతినిధి

రేణిగుంట ఏప్రిల్ 18 ప్రభాతవార్త



రేణిగుంట మండలం కరకంబాడి పంచాయితీ గొల్లపల్లి గ్రామం నందు టిడిపి సీనియర్ నాయకులు పెద్ది శెట్టి శంకర్ సతీమణి లీలావతి మృతి చెందారు. పార్టీ నేతల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అక్కడ చేరుకున్నారు. భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్య వచనాలు చెప్పారు. అనంతరం గ్రామస్తులు తారక రామ్ నగర్ టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు తో కలిసి లీలావతి పాడెను మోశారు. పార్టీ కార్యకర్తలకు పార్టీ అండదండలు ఉంటాయని తెలిపారు.

## వడదెబ్బకు మహిళ మృతి

విజయపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



వడదెబ్బకు మహిళ వల్లెమ్మ(57) మృతి చెందిన సంఘటన మండలంలోని పన్నూరు దళితవాడలో గురువారం జరిగింది. మహిళ వ్యవసాయ పొలంలో పని చేస్తుండగా స్పృహ తప్పి పడిపోయింది. హుటాహుటిన పన్నూరు సబ్‌స్టేషన్‌కు ప్రైవేటు వైద్యశాలకు తరలించగా పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

# రంగులు మారుతున్న రాజకీయం

తడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



గత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న సూళ్లూరుపేట రాజకీయాలు రంగులు మారడానికి సిద్ధమవుతున్నాయి. కీలక పదవుల భర్తీకి ముందే అధికార కూటమిలో చేరేందుకు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు సిద్ధమవుతున్నారు. తాజాగా తడ జడ్పిటిసి ఇందుమతి పార్టీ మారబో తున్నట్లుగా విస్తృత ప్రచారం జరుగుతోంది. తడ మండలం భీముల వారిపాలెంకు చెందిన రత్నం కుటుంబం వైసీపీలో ఉండి సర్పంచ్, జడ్పిటిసి పదవులు సాధించారు. ప్రస్తుతం సిట్టింగ్ జడ్పిటిసిగా పార్టీ మారనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే భీములవారిపాలెంకు చెందిన టిడిపి నాయకులు, మండలంలోని ఒక వర్గం కూటమి నేతలు దీన్ని వ్యతిరేకిస్తున్నారు. జడ్పిటిసి పార్టీ మారడం ఈ కారణంగా కొంత ఆలస్యమవుతున్నట్లు తెలిసింది. ఇదిలావుంటే వైసీపీలో ఉండి ఆ పార్టీ పదవులు అనుభవిస్తున్న మరికొందరు నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా సైకిల్ ఎక్కేందుకు సిద్ధమవుతున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. శుక్రవారం జరిగిన కొన్ని పరిణామాలతో ఈ అనుమానాలకు బలం చేకూరింది. ప్రత్యేకించి సూళ్లూరుపేట మండలంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అనుచర వర్గంలోని కీలక నేతలు స్థానిక ఎమ్మెల్యేని కలిసి పరామర్శించడం ఈ చర్చలకు తావిస్తోంది. అయితే ఇటీవల ఒక ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన ఎమ్మెల్యే విజయశ్రీని పరామర్శించడం తప్ప పార్టీ మారే ఆలోచన లేదని కొందరు పేర్కొన్నప్పటికీ ఎమ్మెల్యేతో సమావేశమైన ఫొటోలు ప్రసార మాధ్యమాల్లో, కొన్ని వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేశాయి. నాయుడుపేటలోను ఒకరిద్దరు నాయకులు పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇంతకుముందే దొరవారిసత్రం మండలానికి చెందిన కీలక వైసీపీ నేత కూటమిలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుని వైసీపీకి రాజీనామా కూడా చేశారు. అయితే అప్పట్లో ఒక కీలక టిడిపి నేత అడ్డుకోవడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నారు. వైసీపీకి రాజీనామా చేసిన దొరవారిసత్రం మండల నాయకుని బాటలోనే ఆ మండలంలోని ఎక్కువమంది వైసీపీ నాయకులు రాజకీయాలకు దూరంగా ఉండిపోయారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కేసుల్లో చిక్కుకోవడం, మరికొందరు ప్రతిపక్ష పార్టీ నాయకులు నోరు మెదపకుండా ఉండిపోవడంతో అధికార కూటమి వైపు ప్రజాప్రతినిధులు సైతం దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అధికార తెలుగుదేశం పార్టీలో ఉన్న గ్రూపులు ఈ కొత్త నేతల రాకతో మరిన్ని తలనొప్పులు కలిగిస్తాయని కూడా పరిశీలకులు అంచనా వేస్తున్నారు. 'మా సైకిల్‌కి ఇప్పటికే బరువు పెరుగుతోంది..టైర్లు పగిలిపోతే కారణం మేము కాదు' అంటూ టిడిపి నాయకులు వ్యాఖ్యానించడం గమనార్హం.

# గూడూరు డివిజన్

## కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు

### - గూడూరు డిఎస్పీ గీతాకుమారి



కోట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

విద్యార్థినులు కష్టపడి చదివితే భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చని గూడూరు డిఎస్పీ గీతాకుమారి అన్నారు. శుక్రవారం కోటలోని బాలసదన్‌లో విద్యార్థినులతో కలిసి ఆమె పలు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ గీతాకుమారి మాట్లాడుతూ విద్యార్థినులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. వేసవి సెలవులు నేపథ్యంలో వినోదాత్మకమైన, విజ్ఞానపరమైన నీతికథల పుస్తకాలు, వాటి ఆవశ్యకత గురించి వివరించారు. సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. విద్యార్థులతో కలిసి పలు క్రీడల్లో పాల్గొన్నారు. ఆమె వెంట వాకాడు సిఐ హుస్సేన్‌బాషా, కోట ఎస్ఐ పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఏపీ ఆర్ ఎస్ సెట్ ప్రవేశ హాల్ టికెట్లు ఆన్లైన్‌లో తీసుకోండి

### సెట్ జిల్లా కన్వీనర్ శారద భాయ్ చౌదరి



వెంకటగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఈనెల 25వ తేదీ నిర్వహించే ఏపీ ఆర్ఎస్ సెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల హాల్ టికెట్లు ఆన్లైన్‌లో డౌన్లోడ్ చేసుకోవచ్చు అని సెట్ జిల్లా కన్వీనర్ శారద భాయ్ చౌదరి తెలిపారు. గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 25వ తేదీ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5, 6 ,7, 8 తరగతులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఏపీ ఆర్ ఎస్ సెట్ 2025 పరీక్షలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షలు జరుగుతాయని వివరించారు. హాల్ టికెట్లను ఏపీ ఆర్ ఎస్. ఏపీ సి ఎఫ్ ఎస్ ఎస్. వెబ్సైట్ ద్వారా పుట్టిన తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు నివారించారు. ఎవరికి పోస్టులో పంపనని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు గంట ముందు అభ్యర్థులు చేరుకోవాలని కోరారు.

## గడ్డివాములు దగ్ధం

బాలాయపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలోని జయంపు గ్రామానికి చెందిన యనమల చిన్నయ్య గడ్డివాములు దగ్ధమయ్యాయి. కక్షతో గడ్డివాములను రాఘవయ్య అనే వ్యక్తి దగ్ధం చేసి ఉంటారని చిన్నయ్య అనుమానం వ్యక్తం చేసారు. వెంకటగిరి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వచ్చి మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో 30 వేల రూపాయలు గడ్డి దగ్ధమైంది.

## శ్రీ స్వర్ణాంధ్ర భారతి పాఠశాలలో తల్లిదండ్రులకు పాదాభివందనం కార్యక్రమం

గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



గూడూరు రెండవ పట్టణంలోని మాళవ్య నగర్లో ఉన్న శ్రీ స్వర్ణాంధ్ర భారతి పాఠశాలలో శుక్రవారం యూకేజీ విద్యార్థులకు పట్టాభిషేకం, తల్లిదండ్రులకు పాదాభివందనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వర్ణాంధ్ర భారతి జూనియర్ కాలేజీ యాజమాన్యులు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ దశ నుంచే తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని మరియు చదువులపై ఆసక్తిని పెంపొందించేలా శ్రీ స్వర్ణాంధ్ర భారతి పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేసి, వేద పండితుల యొక్క సహ చర్యంలో విద్యార్థులు తమ తల్లులకు పాదాభివందనం చేసి, గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ యాజమాన్యం శ్రీ పెల్లేటి నవకోటి నాయుడు, పాఠశాల డీన్, సి.డి.సునీల్ రాజ్, అకాడమిక్ కోఆర్డినేటర్ కె. హరికృష్ణ,ప్రైమరీ ఇన్‌చార్జ్ సి.హెచ్. సింధు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కందిపప్పు కరవాయె

### - చౌకదుకాణాలకు ఆగిన సరఫరా

కోట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

రేషన్ కార్డుదారులకు కందిపప్పు కరవైంది. ప్రభుత్వం కిలో రూ.67 చొప్పున కార్డుదారులకు పంపిణీ చేసేది. గత ఐదారు నెలలుగా సరఫరా ఆగిపోయింది. బహిరంగ మార్కెట్‌లో ధరలు మండిపోతున్నాయి. ప్రస్తుతం కంది పప్పు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాల్లో మాత్రమే సరఫరా అవుతుంది. వైసీపీ పాలనలో ఎండియు వాహనాల ద్వారా చక్కెర, కందిపప్పు, బియ్యం పంపిణీ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారు. మార్కెట్ ధరలకు కొనుగోలు చేయలేకపోతున్నామని, కందిపప్పును ప్రభుత్వం సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## జివిఆర్‌లో అగ్ని ప్రమాదాలపై మాక్‌డ్రిల్

కోట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు కోట మం డలం చిట్టేడులోని జివి ఆర్ ఫ్యాక్టరీలో అగ్నిమాపక శాఖ అధికారి హరీష్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిం చారు. అగ్ని ప్రమాదాలు సంభవించి నప్పుడు ఏ విధంగా నివారించాలో మాక్‌డ్రిల్ చేసి చూపించారు. కార్మికులకు పూర్తిస్థాయిలో నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిక్, దశయ్య, సిహెచ్ శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, కె.శ్రీహరి, పి.సునీల్, నరసింహం, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల్లో రెట్టింపు ఆనందం

### - 26న మత్స్యకారులకు పరిహారం పంపిణీ



కోట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక ఇబ్బందులు తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. చేపల వేటకు వెళ్లని రోజులకు గాను ఇచ్చే పరిహారాన్ని కూటమి ప్రభుత్వం రెట్టింపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రూ.10 వేలు ఉన్న పరిహారాన్ని రూ.20 వేలకు పెంచింది. ఈ నెల 26న అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. తిరుపతి జిల్లాలోని కోట, వాకాడు, చిల్లకూరు, తడ ప్రాంతాల్లో సుమారు 4 వేల మంది మత్స్యకారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ మేరకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సాగుతోంది. ఈ నెల 22న అభ్యంతరాలు స్వీకరిస్తారు. 23న తుది జాబితాను ఉన్నతాధికారుల అనుమతి కోసం పంపిస్తారు. ఆ మేరకు పరిహారం అందనుండటంతో మత్స్యకారుల్లో ఆనందం రెట్టింపు అయ్యింది.

## విద్యార్థులు ఈత సరదాకి వెళ్లి ప్రాణాల మీద తెచ్చుకో రాదు

### - సీఐ ఏవి రమణ



వెంకటగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

విద్యార్థులు ఈత సరదాకి వెళ్లి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని వెంకటగిరి సీఐ ఏవి రమణ తెలిపారు. వెంకటగిరిలో నీ సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. పరీక్షలు ముగిసి సెలవులు రావడంతో విద్యార్థులు ఈత కోసం చెరువులు, బావుల్లోకి వెళుతుంటారని అక్కడ లోతు ఎంత ఉంటాదో తెలియదని అలాంటప్పుడు మునిగిపోతారని తెలిపారు. ఈత నేర్చుకునేందుకు వెళ్లాలనుకుంటే పెద్దలను తీసుకొని వెళ్లి వారి పర్యవేక్షణ నేర్చుకోవాలని సూచించారు. ఈత కోసం బావులు చెరువుల్లో దిగేవారు లైఫ్ జాకెట్లు వేసుకోవాలని సూచించారు. ఇంటర్, పదో తరగతి పరీక్షలు అందరూ ఈత సరదా పై మక్కువ చూపుతుంటారని తెలిపారు. కనుక విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేసవికాలం సెలవులు ముగిసే వరకు తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కూడా సూచించారు.

## గడ్డివాము దగ్ధం - రూ. లక్ష ఆస్తి నష్టం

గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



గూడూరు పట్టణం సమీపంలోని ఇంద్రనగర్ చెందిన కొండాపు శ్రీనివాసులు అనే వ్యక్తి గేదెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఇటీవల వరిగడ్డి లక్ష రూపాయలు పెట్టి కొనుగోలు చేసి గడ్డివాము ఏర్పాటు చేసుకొని ఉన్నాడు. శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా అగ్నికి దగ్ధమైంది. ఈ విషయాన్ని గూడూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలు అదుపు చేసే ప్రయత్నం చేసింది. అయితే అప్పటికే పూర్తిగా గడ్డి మొత్తం అగ్నికి ఆహుతి అయింది ఆ రైతు జరిగిన నష్టాన్ని కొంతమంది నాయకులు చెప్పుకొని ఆవేదన వ్యక్తం చేశారు.

## వృద్ధురాలు మెడలో బంగారు గొలుసు లాక్కెళ్ళిన దుండగులు

గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

గూడూరు మండలం తిప్పవరప్పాడు గ్రామంలో వెడిచర్ల లక్ష్మమ్మ వృద్ధురాలు మెడలో బంగారు గొలుసు దుండగులు లాక్కెళ్ళారు. దుకాణంలో కూల్ డ్రింక్ కోసం అని వచ్చి బంగారు కొలుసు లాక్కెళ్ళారు. ఆపై ద్విచక్ర వాహన ఎక్కి ఇద్దరు దుండగులు పరారైయ్యారు. సంఘటన స్థలానికి చేరుకొని రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ విచారణ చేపట్టారు.

## శుభ శుక్రవారం ప్రార్థనలు

చిల్లకూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



చిల్లకూరు మండలంలోని పాస్టర్ ఎన్.వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో కమ్మవారిపాలెం గ్రామంలో ఉన్న లోగోస్ లోత్రం చర్చి నందు శుక్రవారం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు సిలువలో మాట్లాడిన ఏడు మా టలు యువకులు వివరించారు. అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొని ప్రార్థనలు చేసారు.

## వరసిద్దుని దర్శించుకున్న జిల్లా జడ్జి

కాణిపాకం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:



చిత్తూరు జిల్లా నూతన .జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన అరుణ సాగరిక శనివారం కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినా యకస్వామి వారిని దర్శిం చుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేద మంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారి వెంట ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవిలతో పాటు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శక్తి లింగం కూడా రావిచెట్టు ఆకుల నుంచే ఉద్భవించిందే!

### నరేంద్రమోదీ మంచిచేస్తున్నారు కాబట్టి శత్రువులు పెరిగారు మర్మయోగి సిద్ది

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 18 ప్రభాతవార్త




రావిచెట్టు కింద బైఠాయించిన మర్మయోగి సిద్ది

'శక్తి లింగం రావి చెట్టునుంచే ఉద్భవించిందని,ప్రధాని నరేంద్రమోదీ దేశానికి మంచి చేస్తున్నారు కాబట్టి ఆయనకు శత్రువర్గం పెరిగిందని మర్మయోగి సిద్ది అన్నారు. శ్రీకాళహస్తిలోని ఓం కార మఠం పూర్వీకుడు మర్మయోగి సిద్ది దక్షిణ భారత దేశంలోని ఆలయాలను దర్శించుకుంటూ ధార్మిక ఉపన్యాసాలిస్తూ పర్యటన సాగిస్తున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన్ను కలసిన విలేకరులతో మాట్లాడుతూ రాగిచెట్టు అత్యంత జ్ఞాన దివ్య ఔషదాలు కలిగిన చెట్టని వివరించారు. తెలుగుభాష అతి ప్రాచీనమైదన్నారు. ఈ చెట్టు ఇందుకు నిదర్శనం మర్మసిద్ది తెలిపారు. రావిచెట్టు నుంచిరాలిపడే ఆకులను నిల్వ చేసుకొని శుభాలు పొందాలని ఆయన సూచించారు. తమిళనాడు రాష్ట్రంలో ఉంటున్న మర్మయోగి సిద్ది శ్రీకాళహస్తికి వచ్చిన సందర్భంగా ఓం కారమఠం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఓం కార మఠం 700 సంవత్సరాల చరిత్రకల్గి ఉందన్నారు. దీనిని కైలాసగిరి పర్వత పంక్తుల్లో తన పూర్వీకులు ఏర్పాటు చేసుకున్నారని వివరించారు. శ్రీకృష్ణదేవరాయల సామ్రాజ్యం రాజ్య గురువులుగా ఉంటూ వచ్చారన్నారు. తాను దక్షిణ భారత దేశంలోని ఆలయాలును 'శక్తి లింగంతో' పర్యటిస్తూ లోకకళ్యాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రావిచెట్టు జ్ఞాన దివ్యౌషధం కల్గినదిగా వివరించారు. చైత్రమాసంలో రావి చెట్టు నుంచి రాలే ఆకులను గమనిస్తే వాటి పవిత్రత తెలుస్తుందన్నారు. శక్తిలింగం ఽకూడా రావిచెట్టు ఆకుల రూపంలో ఉంటుందని వివరించారు. తెలుగు అక్షరాలు సైతం వీటి నుంచే ఉద్బవించినట్లు వివరించారు.చైత్రమాసంలో రాలే రావి ఆకులను నిల్వ ఉంచుకొని శుభం పొందాలని సూచించారు.సిద్దులు యోగదృష్టితో చెబుతారని ప్రధాని నరేంద్రమోదీ దేశానికి అభివృద్ధి పథంలో నడుపుతున్నారు కాబట్టి ఆయన శత్రువులు పెరిగారన్నారు.డూప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఎన్నికల ముందు శక్తి లింగం పూజలు చేసి విజయం సాధించారని మళ్ళీ శక్తి లింగం పూజలు చేయాల్సి ఉందన్నారు.

## పద్మావతీ అమ్మవారికి ఘనంగా ఊంజల్‌సేవ

నారాయణవనం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారంతో భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారిని ఆలయంలో ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి దీపాలను వెలిగించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## చైర్మన్ బిఆర్‌నాయుడుకు ఒంటిమిట్ట అర్చకుల వేదాశీర్వచనం



ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు ముగియడంతో శుక్రవారం రాత్రి టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడును ఆలయ అర్చకులు కలసి వేదాశీర్వచనం అందజేశారు.

ప్రభాతవార్త-తిరుమల

## రౌడీ షీటర్ దాడిలో వ్యక్తి మృతి

### - కుప్పంలో మోహరించిన పోలీసులు



రౌడీ షీటర్ చేతిలో మృతి చెందిన మహబూబ్ బాషా

కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

రౌడీషీటర్ దాడి చేసిన సంఘటనలో ఓ వ్యక్తి శుక్రవారం కుప్పం పట్టణంలో మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి అర్బన్ ఇన్స్‌పెక్టర్ శంకరయ్య వెల్లడించిన వివరాల మేరకు... కుప్ప పట్టణానికి చెందిన మహబూబ్‌భాషా అలియాస్ గిడ్డూభాయ్(55) అనే వ్యక్తి ట్రాక్టర్ మెకానిక్‌గా పని చేసేవాడు. శుక్రవారం ఇతను ద్విచక్రవాహనంలో స్థానిక ఐఆర్ఎం కళాశాల వద్దకు రాగా అదే మార్గంలో రౌడీ షీటర్ రెమో అనే వ్యక్తి సైతం అతివేగంగా ఫోర్ వీలర్‌లో వచ్చాడు. ఈ సమయంలో మహబూబ్‌భాషా రెమోల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోగా రెమో ఒక్కసారిగా మహబూబ్ భాషాపై దాడికి దిగి తీవ్రంగా కొట్టడం, మహబూబ్‌భాషా అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అక్కడి నుండి రౌడీ షీటర్ రెమో పరారీ అయ్యాడు. స్థానికులు మహబూబ్‌భాషాను పిఇఎస్ ఆసుపత్రికి హుటాహుటిన తరలించగా అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మహబూబ్‌భాషా మృతదేహంను పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు. కాగా రౌడీ షీటర్ చేతిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కుప్పంలో కలకలం రేకెత్తించింది. నిందితుడు రెమోపై కఠిన చర్యలు తీసుకోవాలని మెకానిక్ వర్కర్ల యూనియన్ నేతలు పోలీసులు ఫిర్యాదు చేశారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ మణికంఠ చందోలు, కడ పిడి వికాస్ మర్మత్ ఆదేశాల మేరకు కుప్పం పట్టణంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.